Regd No. H Nl. 18

50th Year of Publication  స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 7-9-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50  సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి  సంచిక 35

Grams XEROX.
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
శాస్త్రపేజీలు, మార్కులిస్టులు, డిగ్రీలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662253

# ఈసారి ఎన్నికలు విధానాలతో కాదు- వ్యక్తులతోనే!

1977 పార్లమెంటు ఎన్నికలకు, రేపు జరగబోయే మధ్యంతర ఎన్నికలకు పోలికే వుండేట్లులేదు. అవి స్పష్టమైన విధానాల ఆధారంగా జరిగాయి. ఇవికేవలం వ్యక్తుల పేరుమీదుగా జరగబోతున్నాయి. ఆనాడు ఎమర్జెన్సీ కళంకంతో ఇందిరా గాంధీ ఎన్నికలను ఎదుర్కొన్నది: ఈనాడు వ్యక్తిగత స్వార్థరాజకీయాలు, అనర్థత, అనైక్యత, వివలతం అప్రతిష్ట

**పార్లమెంటు ఎన్నికల రంగం**

లతో జనతాపార్టీ రెండుముక్కలతో ప్రజల ముందు నిలబడుతున్నది. ఆనాడు నిరంకుశత్వమా, స్వేచ్ఛా అనేది జనతా నినాదం; ఈనాడు చరణ్‌సింగా, జగ్జీవన్‌రామా అనేది తారకమంత్రం. ఆనాడు ఈనాడూ కూడా ఇందిరాగాంధీమీద వున్న వ్యామోహం, అమ్మబొమ్మే కాంగ్రెస్ (ఐ)కి ప్రాణం. అయితే ఆనాడు రెండుముక్కలుగా వున్న కాంగ్రెస్, ఈనాడు మూడుముక్కలైంది. స్థూలంగా ఇదీనాటికీ నేటికి వున్న తేడాలు.

ప్రధానమైన మూడుపార్టీలు-కాంగ్రెస్ (ఐ), జనతా, జనతా (ఎస్) ఆ పార్టీ నాయకుల పేరుతోనే ఎన్నికలలో దిగుతున్నాయి జనతాపార్టీకి జగ్జీవన్‌రాం పేరు వుపయోగించుకొని, హరిజనులను మభ్యపెట్టి, ఓట్లు సంపాదించుకోవడం మినహా,

—కొరవ 8 వ పేజీలో

# కాలేజి అల్లర్లతో అల్లూరు అరాచకం పాలయింది!

అల్లూరు - రామకృష్ణ జూనియర్ కాలేజి అల్లర్లు రచ్చకెక్కి రభసపట్టి, కడకు కత్తులతో పొడుచుకోవడం. కటార్లతో స్వైరవిహారం చేయడందాకా ముదిరిపోయాయి. శ్రీ పుల్లారెడ్డి అనే లెక్చరర్ను 4వతేది తెల్లవారు ఝామున దగ్గరు మంచి బొమ్మిగా వెళ్ళి, నిద్రిస్తున్న అతనిపైనబడి కత్తులతో పొడిచారట. అతను పదెనిమిదిగాయాలతో నెల్లూరు పెద్దాసుపత్రిలో ఉన్నారు. కత్తిపోట్లు ఏమంతప్రమాదకరంగా లేవుగనుక ప్రాణాపాయంలేదని అన్నారు.

ఈ సంఘటన జరిగిన తర్వాత పుల్లారెడ్డిని బలపర్చే కొందరు గ్రామస్థులొక ముఠాగా తయారై కత్తులు కటార్లతో పేట్రేగింది, స్వైరవిహారం చేశారట; తమ ప్రత్యర్థుల ఇళ్ళమీద దాడిచేసి లేలేకి దారి

**లెక్చరర్‌కు కత్తిపోట్లు- ఊళ్లో స్వైరవిహారం**

కింపంతా ధ్వంసం చేశారట. ఎం. వి. రమణారెడ్డి, ఐ. సుబ్బారావు అనే లెక్చరర్ల ఇళ్ళలో దొరికిన సామానంతా నాశనం చెయ్యడమేగాక, నానా దుర్భాషలాడారట పి. గోపాలరెడ్డి అనే గ్రామస్థుడు

—కొరవ 7 వ పేజీలో

## ఆంధ్ర రాజకీయ విశేషాలు

ఏడుకొండలవాడి సుప్రభాతంతో ఎల్లి రేపే ఈ రోజు (7తేది). ఆయన ఆశీర్వాదాలు పొంది మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించబోతున్నది శ్రీమతి ఇందిరాగాంధీ దేశంలో ఆమె ఎన్నికల ప్రచారం ఆంధ్రలో ప్రారంభం కావడం విశేషం

ఆమెది ఈసారి విజయ యాత్ర!

• • •

ఆంధ్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు వగైరా శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అనుయాయులు ఇందిరాకాంగ్రెస్ ప్రవేశం ఒక నెల వాయిదా పడిందట.

సంజీవరెడ్డిగారి అల్లుడు రామభూపాలరెడ్డి, శ్రీమతి టి. ఇందిర, సుబ్బరాజు ప్రభృతులు కాంగ్రెస్ (ఐ) లో చేరడానికీ వీలుగా, ఉభయ జనతా పార్టీలతో సంబంధం లేని రాష్ట్ర జనతాపార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యంతరంచెబుతున్నారు.

—కొరవ 8వ పేజీలో

వయస్సులో వున్నవారికి
వయస్సు మళ్లినవారికి
అందరికి తృప్తినిచ్చే
మురళీకృష్ణ మిఠాయిలు

మురళీకృష్ణ భవన్
స్వీట్సు, సావరీస్, కూల్‌డ్రింక్స్
మద్రాసుబస్టాండు - నెల్లూరు

'మైకో' సర్వీసు వారము

తే 17.9.79 ది నుండి 22.9.79 వరకు

మేము 'మైకో' సర్వీసువారము నిర్వహించెదము

పై తేదులలో మాచే సర్వీసుచేయబడు మైకో పంపులకు ఆటో మైజర్లకు, వాటందిన విడిభాగములపై 10% మరియు రిపేరింగు చార్జీలపై 50% తగ్గింపు లభించగలదు.

ఈ సదవకాశమును ట్రాక్టర్లు, బస్సులు మరియు లారి ఓనర్లు వినియోగించుకొనవలసిందిగా ప్రార్థన.

MICO  ఇండస్ట్రియల్ యింజనీర్స్  BOSCH
మైకో అధికారపూర్వక విక్రేతలు
15/524 ఆర్. ఆర్. స్ట్రీట్, ట్రంకురోడ్డు
నెల్లూరు-524001.

## పార్టీలలో చీలికలు, రాజకీయాలలో విభేదాలు. జాతులు, మతాలు, కులాలమధ్య వైషమ్యాలు ... పర్యవసానం?

అప్పన దప్పన లోపల అప్పన్నే పేలని మెల్లన్నగా, అప్పన మెల్లగ దెందుకు, దప్పన తెగడీన వాసు పుట కుక్కిన దెందుకు॥

ఎక్కడ పదిమంది కూడినా రాబోవు ఎన్నికల చర్చ, పార్టీలనుగూర్చి విమర్శ, ఆవేదన, పై విరంగా (వర్గంలో చెప్ప వద్దు, తీర్మానించుకుని, ఎవరికోవన వారు పోతున్నారు:

అంకారంగా పెట్టుకునే నామంలో భేదాలను బట్టి వడగల్ - తెంగల్ తెగలేర్పడినవి. ఇప్పటి రాజకీయపార్టీలు అటువంటి భేదాల వల్ల వేగరా ముక్కలు ముక్కలై పోయినవి.

* * *

రాజకీయ పక్షం భేదాలు హత్యా కాండల వరకు దిగినవి. కరుణామయమైన శోషణ రహితమైన సమసమాజాన్ని సృష్టించడానికై కమ్యూనిజం పుట్టింది. ఆ

నియా, యుగోస్లావియా, ఉత్తర కొరియా వంటి స్వతంత్ర కమ్యూనిస్టు రాజ్యాలు వర్థిల్లడం చూస్తున్నాము.

కాని, మనదేశంలోని కమ్యూనిస్టు పార్టీలు ముక్కలై పోవడమేగాక, పరస్పరం హత్యలకు దిగుతున్నాయి. విజయవాడలో రైటిస్టు పార్టీవారి 'దుష్టుల, అసాంఘిక శక్తుల' తమపార్టీకార్యకర్తలను పట్టపగలు పొడిచి చంపుతున్నారని

# ఎటుజూచినా హత్యాకాండ

పార్టీల వల్ల ఇంతటి హేయమైన పాపం ఎందుకు కలిగింది? పార్టీల గమ్యానికి, పదవికి సంబంధం లేకుండాపోవడం ఒక కారణం కావచ్చును. రెండవ కారణం శివకేశవవాద్యం కావచ్చును. ఒకేదేవుడు ఒకే మతం, కాని నారాయణ అంటే శైవులు చెవులు మూసుకునేవారు, శివశివా అంటే వైష్ణవులు చెవులు మూసుకునేవారు. శైవులలో వీరశైవులు, వైష్ణవులలో వడగల్-తెంగల్ తెగలు కొట్లాటకెక్కినవి. ముఖ్యా

తర్వాత ఆ యుగం కొన్ని విప్లవాలకు కారణమై, ఎన్నటి రాజ్యాలను సృష్టించడం తెలుసుకున్నాము. ఆ తర్వాత ఆ యుగం అవిధంగా ఆమోదం పొందక, యూరప్‌లో

**చుండి జగన్నాథం**

పోషరిస్తు పార్టీలు వృద్ధికిరావడం, కమ్యూనిజం కూడా ఆ సీమలలో జాతీయమై పోతూ వుండడం గమనించాము, రుమే

మార్క్సిస్టులు ఆరోపిస్తున్నారు. తెలంగాణాలో, కాంగ్రెస్ (ఐ)తో కలిసి నక్సలైట్ శక్తులు తమ నాయకులను, కార్యకర్తలను చంపుతున్నారని మార్క్సిస్టులు ఆరోపిస్తున్నారు.

మార్క్సిస్టు స్వార్థపరులు ప్రజాసేవ పేరిట ఆస్తిపాస్తులు సంపాదించుకుని దొరలవలె కులుకుతూ తమపై దూకుళ్ళు సాగించి, అనేకమందిని చంపేస్తున్నారని

— కొరవ 8 వ పేజీలో

# మాట కచేరి

'గోపి'

## ★ తుఫాను సహాయం—సేవాసంస్థల వైఫల్యం!
## ★ ఉన్నవ జయంతికి సన్నాహాలు

మే 19 తేది రాత్రి-అంటే నెల్లూరు జిల్లాను పెనుతుఫాను ముట్టడించి అల్లకల్లోలం అతలాకుతలం చేసిపోయిన మర్నాటిరాత్రి-టి. వి. హాల్లో ముఖ్యమంత్ర్యాదుల సమక్షంలో జరిగిన ఒకానొక సమావేశంలో అధికారానధికార ముఖ్యులతోపాటు ఇద్దరో ముగ్గురో కాషాయాంబరధారులు, ఒక పాశ్చాత్యయువకుడు కూడా వున్నారు. ఆ 'స్వామీజీ'లు రామకృష్ణ మిషన్‌కు, ఆ 'దొర' కేర్ (CARE) సేవాసంస్థకు ప్రతినిధులట. 'మీరేం సాయం చేస్తార'ని ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నకు వారు వెంటనే ఇదమిత్థమని సమాధాన మివ్వలేకపోయినా, తుఫానుకు బాగా నష్టపోయిన కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని, పేదసాదలకు ఇళ్ళు వాకిళ్ళు కట్టించి యివ్వగలమని హామీ ఇచ్చారు. ఒక్క రామకృష్ణ మిషన్ వారే నెల్లూరు, ప్రకాశంజిల్లాలలో నెవ్వు తక్కువ యాభై గ్రామాలను దత్తత తీసుకోడానికి సిద్ధమయ్యారని; చివరాఖరికి మారిరెట్టి ఇక్కడా తుఫాను బాధితులకు పాత్రసామాన్లు, గుడ్డలు వగైరాలతోపాటు తమ నమూనాలో ఇళ్ళు కూడా కట్టించి యివ్వడానికి నిర్ణయించుకున్నారని విన్నాం.

కాస్త వెనకాముందుగా మరికొన్ని సేవాసంస్థలు — 'అవేర్' (AWARE), 'కాసా' (CASA), రెడ్‌క్రాస్, గాంధీపీస్ ఫౌండేషన్ వగైరా సంస్థలు-తమ ప్రతినిధులను నెల్లూరికి పంపి, తాము చేయదగిన సహాయం ఎటువంటిదో అంచనా వేయించాయి. ఢిల్లీ లోని ఆంధ్ర సంఘం తరఫున ఒక యువకుడొచ్చి ముఖ్యమంత్రిని కలుసుకొని, 'మీరు కట్టించదలిచే ఇళ్ళకు కొంత ఇనుము వగైరా సామగ్రి వుచితంగా సరఫరా చేయగలమ'ని ఎంతో ఉత్సాహంతో చెప్పాడు.

— కొరవ 10 వ పేజీలో

# ఈవారం విశేషాలు

### అస్సాం ప్రభుత్వ పతనం

వరుసచూస్తుంటే దేశంలో జనతా ప్రభుత్వాలన్నీ ఒక్కటీ మిగలకుండా పతనమయ్యేట్టున్నాయి. అస్సాం జనతా ప్రభుత్వం 4 తేది ముఖ్యమంత్రి గోలాప్‌బొర్బొరా రాజీనామాతో పడిపోయింది. సొంతపార్టీ సభ్యుల వెన్నుపోటు, ఈ పతనానికి దారితీసింది. గుజరాత్ ప్రభుత్వంకూడా ఇటువంటి ఆపహాల మరణానికే గురికావచ్చునంటున్నారు.

### అకాలీ—జనతా తెగతెంపులు

పంజాబ్‌లో 28 నెలల అకాలీ, జనతా పార్టీల సమైక్య, పనుగురు జనతా మంత్రుల రాజీనామాతో 3 తేది విచ్ఛిన్నమై పోయింది. అకాలీదళ్ వరణ్ సింగును సమర్థించాలని తీసుకొన్న నిర్ణయమే ఈ విచ్ఛిత్తికి కారణం.

### సిక్కిం ఎన్నికలు

32 మంది సభ్యులున్న సిక్కిం రాష్ట్రశాసనసభకు 12 తేది ఎన్నికలు జరుగనున్నాయి. లక్ష, 11 వేలమంది ఓటర్లున్న ఈ రాష్ట్రంలో, దేశంలో మొదటిసారిగా అందరికీ గుర్తింపుకార్డులు యిచ్చారు. సిక్కిం ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలోవుంది.


### బీహారు మతకల్లోలాలు

బీహార్ రాష్ట్రం మతకల్లోలాల మారణహోమంలో అట్టుడికిపోతున్నది. ఏప్రెల్ నెలనుంచి కొంతకాలం కొంతించివుంచిన పరిస్థితి, మొన్నసోమవారం జరిగిన ఘర్షణతో

— కొరవ 8 వ పేజీలో


కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

# మళ్ళీ ప్రధానిగా ఇందిరాగాంధీరావాలి!

"పదుగురాడుమాట పాటియై ధర చెల్లు" —అన్నారు ఏనాడో వేమన మహాకవి. ఆ పదిరి పలుకునే కాస్త ఆధునాతనంగా ఊహించి, ఇంగ్లీషులోకి తర్జుమా చేస్తే 'ఒపీనియన్ పోల్' అవుతుంది. 'అభిప్రాయ సేకరణ' అని అంటాము. అన్నం ఉడికిందీ లేనిదీ ఒక్క మెతుకు పట్టిచూస్తే తెలిసిపోయినట్లే, ఒక జనాభిప్రాయం ఏ తీరున వుందేది తేల్చి చెప్పేది ఈ 'ఒపీనియన్ పోల్'. అమెరికా వంటి ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలకు ముందు ఈ 'ఒపీనియన్ పోల్స్' విస్తృతంగా జరుగుతుంటాయి. అమెరికాలో జరిగే 'గ్యాలప్' పోల్ సాధారణంగా ప్రజాభిప్రాయానికి దేరువు లోడుతుంటుందని, ఎన్నికల్లో అది నిజంకాకుండా పోవడం అంటూ ఉండదని ప్రతీతి. టైమ్, న్యూస్ వీక్, న్యూయార్క్ టైమ్స్ వంటి ప్రసిద్ధ పత్రికలు కూడా ఈ అభిప్రాయసేకరణ జరుపుతుంటాయి, ప్రకటిస్తుంటాయి.

మనదేశంలో అసలు 'ఒపీనియన్' అన్నదే ఉండదు; మరి 'పోల్' ఎక్కడిది? ఢిల్లీనుంచి వెలువడే ఆంగ్ల పక్షపత్రిక 'ఇండియా టుడే' మాత్రం ప్రతి ఎన్నికకు ముందూ విధిగా 'ఒపీనియన్ పోల్' నిర్వహిస్తుంటుంది. చాలా వ్యయ ప్రయాసలతో కూడిన ఈ పనిని 'ఇండియా టుడే' సమర్థవంతంగానే కాక, నిష్పాక్షికంగా జరుపుతుంటుందని అంటారు. పైగా లోగడ ఆ పత్రిక నిర్వహించిన పోల్స్ నిజమయ్యాయికూడా!

మొన్న 'ఇండియా టుడే' రాబోయే ఎన్నికలకు సంబంధించి ఒక 'ఒపీనియన్ పోల్' జరిపింది "ఎవరు, ప్రధాని కావాలని మీరు కోరుకుంటున్నారు?" అనే ప్రశ్నమీద ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు మహానగరాల్లో అభిప్రాయసేకరణ ప్రచురించింది. చరణ్ సింగు ప్రభుత్వం ఏర్పడిన వారంరోజుల జరిగిన ఈ పోల్‌లో 1291 మంది నగరవాసులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

'ఇండియా టుడే'పత్రిక నాలుగు నగరాలలో జరిపిన ఒపీనియన్ పోల్‌లో 48 శాతం అభిప్రాయం ఇది. మొరార్జీకి, జగ్జీవన్‌రామ్‌కు ఆమెలో సగం. వాజ్‌పాయికి నాల్గో వంతు, చవాన్‌కు ఎనిమిదోవంతు ఓట్లు రాకపోవడం; సగంమందికి పైగా చరణ్ సింగ్ ప్రధానమంత్రిత్వానికి అనర్హుడని తేల్చిచెప్పడం గమనార్హం.

ఇందిరాగాంధి, జగ్జీవన్ రామ్, వాజ్‌పాయ్, మొరార్జీ, చవాన్ — ఈ ఐదుమందిలో ఎవరు ప్రధాని కావాలని మీ కోర్కె అని జరిపిన ఒపీనియన్ పోల్‌లో ఫలితాలిట్లా వచ్చాయి—

| | |
|---|---|
| ఇందిరాగాంధీ : | 48 శాతం |
| మొరార్జీ : | 19 ,, |
| జగ్జీవన్‌రాం : | 14 ,, |
| వాజ్‌పాయ్ : | 11 ,, |
| చవాన్ : | 6 ,, |
| తెలియదు : | 2 ,, |

ఇక్కడొక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి ఈ అభిప్రాయసేకరణ జరిగింది గ్రామీణప్రాంతంలో కాదు; హరిజన గిరిజనాది బలహీనవర్గాలలో కాదు. దేశంలోని ప్రధానమైన నాలుగు నగరాలలో జరిగిన ఈ అభిప్రాయసేకరణలో పాల్గొన్న వారు రాజకీయంగా వివేకవంతులు, విజ్ఞానవంతులు, చైతన్యవంతులు. పూర్వాపరాలు తెలిసి, మంచి చెడు బేరీజు వేసుకొని, ఒక అభిప్రాయానికి రాగల్గిన మేధావి వర్గం ఇందులో పాల్గొన్నది. అటువంటి వర్గం హోల్మొత్తం ఇందిరాగాంధీకి వ్యతిరేకమని ప్రతీతి, అందులో నిజం లేకపోలేదు కూడా. 1977 ఎన్నికల్లో చదువుకొన్నవారు, సంస్కారవంతుల్లో చాలామంది ఇందిరాగాంధీని వ్యతిరేకించారు; ఆమె ఎమర్జెన్సీ పాలనను ఖండించారు; దాన్ని నియంతృత్వ పాలనగా భావించారు. అటువంటి మేధావి వర్గంలోనే మార్పు వచ్చిందంటే—అది జనతా పుణ్యం.

ఒపీనియన్ పోల్‌లో పాల్గొన్న వారిలో ప్రతి ఇద్దరిలో ఒక్కరు ఇందిరాగాంధీ ప్రధానిత్వాన్ని కోరుకున్నారన్నమాట. ఇందులో విశేషమేమిటంటే, ఎమర్జెన్సీ కాల దంష్ట్రిలో నలిగిపోయిందని జనసంఘీయులు గగ్గోలు పెట్టిన ఢిల్లీలోనే ఇప్పుడు ఇందిరాగాంధీపట్ల సుముఖత వెల్లడయింది. ఢిల్లీలో ఆమెకు 58 శాతం ఓట్లురాగా, మద్రాసులో 56 శాతం, కలకత్తాలో 48

తొరువ 11 వ పేజీలో




48 శాతం



మూడవ వంతు



సన్యాసంలో 19 శాతం



హరిజన మంత్రం: 14 శాతం

## నేనేమీకాను

నేనూ ఒకకవినైతే
కన్నీటితో కలంపంపి
జీవితపు చిత్తుకాగితంపై
ధరితరాల్ని సైతం కదిలించే
నవచైతన్య ప్రభాత గీతికలు విరచించేవాణ్ణి—

నేనూ ఒచిత్రకారుణ్ణయితే
ఆశయాల కుంచెలు ఆశల రంగుల్లోముంచి
మీకళ్ళవాకిళ్ళలో
చీకట్లను చించి—ముగ్గుల చెంపదిద్దించి
దిక్కులకు వెల్లవేసిన తెల్లవారం తేజమ్మును
తెచ్చి అద్దేవాణ్ణి
తీర్చిదిద్దేవాణ్ణి—

నేనూ ఒశిల్పినైతే
కొండరాతి గుండెలను తొలుచుకుంటూ
బండలోన సోయగాలు మలచుకుంటూ
గుళ్ళలోన యుగయుగాలు పలికేవాణ్ణి
మీకళ్ళలోన్ని ఆనందం గెలిచేవాణ్ణి—

నేనూ ఒగాయకుణ్ణయితే
గళంకింద గరళం పొంగుతున్నా
ఆశలకి ఆనందానికీ స్వరం కలవకున్నా
జీవానికి జీవనానికీ లయ కుదరకున్నా
కొండంత విషాదయోగంలోనూ
హుషారుగాపాడి మీకు కుషీతెప్పించేవాణ్ణి—
సొమ్మసిల్లిన మానసవీణపై
మూగవోయిన కోర్కెలరాగాలు మౌనంగానైనా మ్రోగించేవాణ్ణి—

నేనూ ఒనాయకుణ్ణయితే
కన్నీటి మడిలోన మునిగినా
కడగళ్ళతూటాలు తగిలినా
మోసాల చితిలోన కాలినా
మొగ్గగానే ప్రమురాలినా
పట్టుబట్టి శాత్రవులను పడగొట్టేవాణ్ణి
పుట్టించిన గడ్డపేరు నిలబెట్టేవాణ్ణి
నీతికొరకు జాతికొరకు రగిలిపోయేవాణ్ణి
చెరిగిపోని చరిత్రగా మిగిలిపోయేవాణ్ణి—

కానీ నేనేమికాను—మనిషిని
పదామనిషిని—సాదామనిషిని
అందుకే అప్పుడప్పుడూ
జనంకొరకు ముందుకురికి గాయపడతాను
సాటిమనిషి సౌఖ్యానికి సాయపడతాను—

—వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్


# భవన నిర్మాతలు ఎన్నుకునేది



## చార్మినార్
### ఆస్‌బెస్టాస్ సిమెంట్ డోరియా రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన దెబ్బతినదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- ఆదా అయినవి

**హైదరాబాద్ ఆస్‌బెస్టాస్**
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

★ M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s చేబ్రోల్లు నమ్మాళ్వార్ శెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు
★ M/s బంగుబూరి గురవయ్య అండ్ కో; కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో. గూడ్సు షెడ్డు ఎదురుగా, గూడూరు- నెల్లూరుజిల్లా.
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 2
★ M/s లక్ష్మీ ట్రేడింగ్ కో; సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో: రైల్వేగేటుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా

# నెల్లూరు రాజకీయాలు

విమర్శకుడు

## సి. వి. - కె. వి.

వి _ కె. వి. లుగా ఏకమేకంగా పండిన వారు సి. వి. _ కె. వి. లుగా విడిపోయా రట విజయా_ అని ఒకరు ప్రశ్నిస్తున్నారు. తెలిసీ. మాచేత చెప్పించి ఆనందించా లనే ఉద్దేశ్యంతో వేస్తున్న విరివి ప్రశ్న ఇది.

## పేనుతెగులు

మొలగొలకు వాట్లు పేను తెగులు (paddy thrips) వల్ల ఎర్రగా పోయా యి: కొన్నిచోట్ల మరీ దెబ్బతిన్నాయి. అనా వాటికే పైరుకూడా తెగులుతోనే హాని సంభవిస్తుంది.

ఈ పురుగును ఎండోసల్ఫాన్ పిచికారి (లీటరునీటిలో రెండు మిల్లీలీటర్ల మందు) చేయుటద్వారా నివారించుకోవాలని రైస్ రిసర్చి స్టేషను ప్రొఫెసర్లు డాక్టర్ కె. మురళీధరరావు సలహా ఇస్తున్నారు.

## బుచ్చి కాలేజి

వర్సిటీకి కట్టవలసిన వదివేలకోసం మామంతు సుబ్బారెడ్డిగారే చెల్లించారు విద్యార్థులనుండి రంధాన్ని తీసుకోవడం తున్నాయి. విద్యాంధి నియామకం నేటో రేపో జరుగుతుంది. కాలేజి ప్రారంభం కాకడం కాయమన్నమాట.

## ఏటికి నీరు

ఏటికి నీరువచ్చింది: కాలువలు నిండుగా పారుతున్నాయి. కాని 28, 29 తేదులు వినా తప్ప. వర్షం వానలేదు. ఏరుతోబాటు వర్షంవుంటె తప్ప మొలగొలకు పేత జర గదు. మబ్బులు, ఎండలు, వాతావరణ పరిస్థితి పిచ్చాంగానే వుంది.

## హెచ్. కె. బాబు?

మూడేళ్ళక్రితం డి. ఆర్. ఓ. గా వుండిపోయిన ఉక్కుపిడుగు శ్రీ హెచ్. కె. బాబు మనకు కలెక్టరుగా రావచ్చునని ధృవపడని వార్త. బాబు ఇప్పుడు రంగారెడ్డిజిల్లా కలెక్టరుగా కాబోలు వున్నారు. ఇక్కడ డి. ఆర్. ఓ. గానేకాదు; కొన్నాళ్ళు ఇంచార్జి కలెక్టరుగా కూడా వున్నారు. 'బాబుకాదు, బాంబు' అని పించుకున్నారు. అంతటి చైతన్యవంతుడు. ఆయనవస్తే బాగానేవుంటుంది.

శ్రీ మురళీధర్ రింగా టాన్స్ఫర్ తిర్చద్యలు రాలేరు. ఈరోజా రేపా అని ఎదురుచూస్తున్నారు.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | 1000.00 |
| 2508 | | 880.00 |

★

## ఆంధ్ర రాజకీయాలు

(మొదటి పేజీ కొరవ)

రాజకీయ పరిణామాలు మరికొంత కాలం వేచిచూచి, ఆతర్వాత కాంగ్రెస్ (ఐ) లో చేరే విషయం నిర్ణయం తీసుకోదలచు కున్నారట.

సంజీవరెడ్డిగారు తిరుపతికి వచ్చిన తర్వాత జరిగిన పునరాలోచనగా వుంటుంది ఇది. ★

## ఈసారి ఎన్నికలు

(మొదటి పేజీ కొరవ)

కార్యక్రమాలను చెప్పుకొని ఓట్లడిగే అవ కాశమే లేకుండా పోయింది జగ్జీవన్‌రామే దాని వేదిక. చరణ్‌సింగ్ రైతుబాంధవుడు మొట్టమొదటగా ప్రధాని అయిన వల్లెటూరి బిడ్డ. వెనుకబడిన వర్గాలవారికి ఆయనే ఆశాజ్యోతి అనే నినాదాలుతప్ప జనతా (ఎస్)కు చెప్పుకోడానికి ఇంకేమీలేవు. దేశాన్ని అరాజకంపాలు చేశాయనే అప్రతిష్ఠ దేశపాలనకు అనర్హులనే చెడ్డ

_కొరవ 7 వ పేజీలో



6 తేది రాత్రి రెండుగంటలప్పుడు విద్యుద్దీపకాంతులలో గూడూరులో ఎన్నికల ప్రచార ప్రారంభోపన్యాసం చేస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి. ప్రక్కన రాజ్యసభ సభ్యుడు గౌస్ మొహిద్దీన్, శాసనసభ్యుడు కె. వి. సుబ్బారెడ్డి వున్నారు

# ఇందిరాగాంధీని ప్రధానినిచేసే ఎన్నికలివి!

ఏడుకొండలవారిని దర్శించుకొని, రాయలసీమలో కరువు_కమ్_ఎన్నికల సభలకు బయల్దేరబోతున్న శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకోడానికి హౌరా మెయిల్‌లో వచ్చి 7 తేది తెల్లవారి 2 గంట లకు గూడూరులో దిగిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగార్ని మన ఇందిరా కాంగ్రెసీయులు ఊర్కే వదిలిపెట్టలేదు. రైల్వేస్టేషన్ ఎదురనే ధర్మప్రకారం దద బదలుగా కరెంటు కాంతుల జిగేల్ జిగేళ్ళతో స్వాగతించి, అక్కడికక్కడే ఒక సభపెట్టి, జిల్లాలో ఎన్నికల ప్రచారా నికి ముఖ్యమంత్రి చేత శ్రీకారం చుట్టిం చారు. పెళ్ళికొడుకు ఎవరైందీ ఇంకాతేలక పోయినా, పెళ్ళిపనులు మాత్రం అప్పుడే ప్రారంభమై పోయాయన్నమాట.

ఏమిటీ అర్ధరాత్రి అంకమ్మ శివాలని అనుకోకుండా, ఆ అకాలంలోకూడా జనం _సన్నజనం_బాగానే వచ్చారు. జి. కాం. అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి పోయినసారి లోకసభ ఎన్నికల్లో ఇందిరా గాంధీ గాలిలో కాంగ్రెసు అభ్యర్థి లక్ష 50 వేల మెజారిటీతో గెల్చాడని; ఈసారి ఇందిరాగాంధీ గాలికి చెన్నారెడ్డిగాలి తోడై రెండన్నరలక్ష మెజారిటీతో సాధిస్తామని అన్నారు. గంభీరమైనమాటే.

ముఖ్యమంత్రిమీద పూలమాలలు వర్షిం పడంతో ఆయన ఒక మంచి సూచన చేశారు_పూలకు ఇట్లా డబ్బు దుబారాచేయ వద్దు. ఆ డబ్బుతో ఒకనిధి ఏర్పాటుచేసి మూగజీవుల ఆస్పత్రుల భవనాలకు ఖర్చు చేయండని ఆయనన్నాడు. ఈ విషయం తప్పక రాయమని పత్రికలవార్ని కోరాడు కూడా. ఈసారి ఎన్నికల్లో 42 స్థానాలూ గెల్చుకుంటామని, ఐతే అది ఎవర్నీ దబా యించడానికి, భయపెట్టడానికి అంటున్న మాటకాదని, ప్రజాభిప్రాయం, అభిమానం తెలిసి చెపుతున్నమాట అన్నీ చెన్నారెడ్డి అన్నారు. ఎన్నికలు సక్రమంగా జరగ డానికి అన్ని రాజకీయపార్టీలూ సహకరిం చాలని, ప్రజలకు ఇబ్బంది కల్గించే పను లేవీ పార్టీలు చెయ్యకుండా ఉండాలని ఆయన కోరాడు.

"ఇందిరాగాంధీని ప్రధానిని చేసే ఎన్నికలివి. ఆమె ప్రధాని అవుతుంది ఎన్నికల ఫలితాలువిచిత్రంగాఉండబోతాయి." అంటూ ముగించాడు చెన్నారెడ్డి. నల్గురు బాలికలు చెన్నారెడ్డిగారికి హారతిచ్చి, ఎన్నికలకు తలా ఒకరూపాయి బోడీగా యిచ్చి,బాలదీవెనలిస్తే, వర్రి ఆదిశేషయ్య అనే వృద్ధ కాంగ్రెసువాది ఆయిన హరి జనుడు ఆయన్ను ఆశీర్వదించాడు.

ముఖ్యమంత్రి రావడం, పోవడం అర గంటలో జరిగిపోయింది. పార్లమెంటు వధువు కోసం ఉవ్విళ్ళూరుతున్న పెళ్ళి కుమారులందరూ వచ్చి ముఖ్యమంత్రిని దర్శించుకున్నారు కామాక్షయ్య కూడా, పాపం. గూడూరులో ఆయనకోసం పడి గాపులుకాచుకొనివుండి, దణ్ణం పెట్టుకొని పోయాడు ఎన్ని తిప్పలొచ్చాయిరా దేవుడా. ★

## గూడూరులో ముఖ్యమంత్రి ఉద్ఘాటన


CRICK T! CRICKET! CRICKET! OFFER!!

Grand "Discount" Sale of

Televisions

RUSHUP! RUSHUP! RUSHUP! RUSHUP

Dear Customer,

The New

TELERAD EVEREST TV

AND IT'S 9 ELEMENT ANTENNA AT ROCK BOTTOM PRICE FOR JUST RS. 200/-

FOR THIS CRICKET SEASON

BLUE SCREEN

FREE! FREE!!

Also A Special Discount of 15% on All its other Accessories

The Same Offer For "BHARAT" & Crown Televisions

For Details Ru h Up :

Phone : 935

A. B. Televison

Opp. District Court :: NELLORE



గోడౌనులు బాడుగకు లేక అమ్మకమునకు లేక లీజునకు

నెల్లూరుకు 10 కిలోమీటర్ల దూరంలో ఫ్యాక్టరీకిగాని, సినిమాహాలుకుగాని, అన్ని సౌకర్యములతో పదివేల దరవు అడు గుల విస్తీర్ణముగల ఖాళీ గోడౌనులుకలవు. మైన హాలు 180'×85'×18' కలిగి వున్నది. ఇదిఅన్నిగ్రామములకు కూడలిగా వున్నది. సపోటాతోట, బంకురేకులు అమ్మకమునకు వున్నవి.

A. SRINIVASULU REDDY

Madaraju Gudur

Nellore Tq.


## ఉత్తరక్రియలు



మాతండ్రి

ఇనుకుర్తి రమణయ్యచౌదరిగారు

1-9-79 తేది శనివారం స్వర్గస్థులైనారు. వారిపెద్దకర్మ 16-9-79 తేది శనివారం సౌత్ఆములూరులో మా స్వగృహమున జరుగును కాన తెలుపవలసినది.

— ఇట్లు —

ఇనుకుర్తి పార్థసారథి, శ్రీహరి. (కుమారులు)

## అల్లూరు

( మొదటి పేజీ తరువాయి)

కొత్తకల్లు కట్టుకున్నారట; దాని తలుపులు ఊడబెరికి, కిటికీల విగ్గొట్టి తీన్నారు చేశారట. శెట్టి శ్రీనివాసులురెడ్డి అనే పేదవాని ఇన్లోమారి ట్రాన్సిస్టరు వగంకొట్టి, కుండ లక్ష్మి పిరికొట్టి నానా గగ్గోలు చేశారట. బుర్లా రమణారెడ్డి అనే గ్రామస్థుడి యింటి మీద దాడిచెయ్యడమేకాక, అతన్ని తరుము కాని కొట్టబోయారట. అతనొక రైస్ మిల్లులో తలదాచుకొని ప్రాణాలు కాపాడు కొన్నారట.

ఈ స్వైరవిహారం ఉదయం 8 గంటల నుంచి దాదాపు గంటన్నర సేపు జరిగి నట్లుంది. దాదాపు పదిహేను ఇళ్ళమీద ఈ దౌర్జన్యకాండ సాగిందట. ఊళ్లో యింత గలాటా జరుగుతుంటే పోలీసువాళ్ళకు పాపం, ఇది కనబడినట్లేలేదు. పదిగంటలప్పుడు ఇద్దరు కానిస్టేబిళ్ళు సైకిళ్ళలో ఊళ్ళో కొచ్చారు. మళ్ళీ గస్తీచేస్తున్న గూర్లో చూసుకున్నారట. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో కలెక్టరు రిజర్వ్ పోలీసు దళంతో అల్లూరు వెళ్లారు. అప్పటి వరకు ప్రాణాలు చేతపట్టుకొని బిక్కుబిక్కుమంటున్న గ్రామస్తులకు కలెక్టరు, రిజర్వు పోలీసురాకతో గుండెలు కుదుట పడ్డాయి.

ఇద్దర్నో ముగ్గుర్నో అరెస్టు చేసినట్లున్నారు. మిగతావారు పారిపోయారట. పుల్లారెడ్డిని పొడిచినవారుకూడా ఇంతదాకా అయిపులేరట.

అల్లూరులో ఇంత విచ్చలవిడి దౌర్జన్య కాండకు మూలకారణం కాలేజి విద్యార్థుల ఎన్నికలు కావడం ఆశ్చర్యపడాల్సిన విషయంకాదు. "చాకిరేవు, కానసభ, మూత్రశాల, యాత్రాస్థలి .... ఏదైతేనేం ఎవరైతేనేం పోటీలేని కాల్లాట" అన్నట్లు ఏదేశ్యపాటు ఎంతోగుంపులోగా గొడవంగా జరిగిన కాలేజి ఉత్సవం కొట్లాటలు, మరా తగాదాల పాంకపద్ధంలో దేవాలిపాయాలు. చెర్కుర్లలో విదిద్ది ఏకైరాలలో రెండ్రెక్కి-ప్రత్యక్షదిపసంగతిరెండువారాలక్రింద పాడబడింది తెలియజేశాము కాటంరెడ్డి ...

### చవటపాళెంలో ఇద్దరి హత్య

చవటపాళెంలో ఈరోజు ఉదయం 8 గంటలకు కరియావుల మోహన్ (25), కరియావుల శ్రీనివాసులు (23) అనేవారిద్దర్ని దారుణంగా హత్యచేశారు వీరు పొలంలో పనిచేసుకొంటుండగా నెల్లూరు సీతారామయ్య మరి 13 మంది కత్తులతో, గొడ్డళ్ళతో దొమ్మీగా వచ్చి పొడిచి పారిపోయారట. వాళ్ళు అక్కడి కక్కడే చచ్చిపోయారట. ఈ ఇద్దరూ మేదికొండ రంగనాయకమ్మ వర్గానికిచెందినవారట, వీరికి కటారి వెంకటకృష్ణయ్య వర్గానికి చాలాకాలంగా పార్టీలున్నాయి వాటి పర్యవసానమే ఈ హత్యలు పూర్తివివరాలింకా తెలియలేదు. డి. ఎస్. పి. వగైరా పోలీసు అధికారులు రిజర్వు దళంతో చవటపాళెంలోవున్నారు

ఆదినారాయణరెడ్డి వర్గానికి చెందిన విద్యార్థి ప్రెసిడెంటుగాను, కాలేజి కరెస్పాండెంటు మాకలపాటి వెంకారెడ్డి వర్గానికి సంబంధించిన విద్యార్థి వైస్ ప్రెసిడెంటుగాను ఎన్నిక కావడం, ఇరు వర్గాలూ ఊళ్లో ఊరేగింపులు ఉత్సవాలు జరపడం, అవి కొట్లాటలుదాకా పోయి కొంచెం ఉద్రిక్తత పాలకాదం— ఈ మధ్యనుమెల్లే 17 వేల సంఖ్యలో ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డ్ క్రమం — తగాదా పర్యవసానమేట.

పుల్లారెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ విద్యార్థుల యూనియన్ ఎన్నికల్లో ఓడిపోయినవార్ని అవమానపర్చేటంగా ప్రవర్తించారట అని కాలేజి ప్రాంగణం దాటి గ్రామాన్నంతటినీ కలవరపరచినట్లుంది; ఉద్రిక్తత రెచ్చిపోయినట్లుంది అదనుతో పుల్లారెడ్డి మీదికి కొందరు దుండగులు దాడి జరిపి కత్తులతో పొడిచారు.

ముత్తుకూరు సేవా దృక్పథంతో, ఉదాత్తాశయంతో, విద్యాభిమానంతో నెలకొల్పబడిన రామకృష్ణ జూనియర్ కాలేజి ఈ కలుషిత వాతావరణంతో భ్రష్టుపట్టడమేగాక ఊరినికూడా రచ్చకెక్కించి రభస కల్పించింది.

కొన్నాళ్ళపాటు కాలేజిని మూసివేయ్యడమో, లేక ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడమో జరిగితేతప్ప ఈ తగాదాలింతటితో తీరవు, ఆగవు.

★

### జనవాణి

(3వ పేజీ తరువాయి)

అటువంటివారికి ప్రజలే తగినబుద్ధిచెప్తారు.

సాధారణంగా మన కాంట్రాక్టర్ల దోరణి చూస్తుంటే సోమశిలను నంజుకునేసమర్థులే ననిపిస్తుంది. అందువల్ల అఖిలపక్షీయుల ఆరోపణలో నిజం ఉన్నా ఆశ్చర్యంకాదను కోవల్సి వస్తుంది. మన ప్రతిపక్షనాయకులనలదే వారి వ్యవహారంకూడా పదవులు దొరక్కపోవడంతో వారిలో వెల్లడయ్యే ఆక్రోశను, వారి రాజకీయ నిజాయితీ చూస్తుంటే, ఇదీ ఒక రాజకీయ స్టంటేనేమోనని అనుమానించాల్సి వస్తూంది. వాళ్ళూ స్వాములే, వీళ్ళూ అసాములే, ఎవర్ని నమ్మాలి? ఏది నమ్మాలి?

ప్రజలను ఈ సందిగ్ధస్థితి నుంచి కాపాడవల్సింది ప్రభుత్వమే. ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ జరిపి, ప్రజల మనస్సుల్లోని అనుమానాలను తొలగించడం అవసరం.

నెల్లూరు —కె. ఆర్ రావు

### మేము—మీరు

(3 వ పేజీ తరువాయి)

శ్రీ ఆర్. దేవదానం ఒంగోలుకి చెందినవారు, అభ్యుదయ రచయితలు; ఉత్సాహవంతుడైన ప్రజాసేవకుడు పైపెచ్చు కవి కర్మ్యాల లేఖకులు. ఆయనపేరు ఒక్కొకరికి తెలుసును. ఒంగోలు టి. ఏ. ఆర్. ఓ. శ్రీ వెంకటయ్యను బ్రహ్మాండంగా ప్రశంసించారు ఆయనకు లేని ఎం. ఏ డిగ్రీ ప్రసాదించారు; ఉత్సాహవంతుడని, సేవాపరుడని వర్ణించారు. ఆయనలోని సేవాసక్తత ఎక్కడ ప్రకటితమైందో మాకు తెలియదు.

ఏవిధంగాచూచినా వెంకటయ్యకంటే దేవదానం తగిన అభ్యర్థి నెల్లూరులో ఒక సభ ఏర్పాటుచేసి ఇటువంటి మాట్లాడమంటే ఎవరి రాజకీయానుభవం, రాజకీయావగాహన ఎంతో బయటపడుతుంది. దేవదానంకు వచ్చే మార్కుల్లో మూడోవంతు వెంకటయ్యకువస్తే, దేవదానంగార్ని లోక్‌సభ అభ్యర్థిత్వానికి దరఖాస్తు పెట్టుకుండాచూచే వాడి మాది.

—వి. వేణుగోపాలరావు

నెల్లూరు —టి. దయానందరావు

### సారథి

[3 వ పేజీతరువాయి]

పోయారంటే ఏమిటో శూన్యంగాలోచింది అనుకున్నగార్ని మీకురానివ ప్రతిభకిరం నిజం. ఆయనతో సాన్నిహిత్యంవున్న వారికే తెలుస్తుంది అదెంత.

ఢిల్లీ టి. పద్మనాభరావు ('హిందు' పత్రిక)

★

(6వపేజీతరువాయి)

వేరు మాత్రం ఆ రెండు పార్టీలకు గంపెడంత నుంచి వచ్చిన చెల్లచెదురు పోవు కాని, పాలనాకి లోయిత ప్రతిష్ఠను పైకి వృంజుకొని, దేశానికి నాయకత్వం వహించడానికి, పాలించడానికి అవి ఉన్నట్లు సమర్థులాంటే ఇష్టమురాదిన కీర్తితో, అనుకూల ప్రజాభిప్రాయంతో నిలుస్తున్నది, ఇందిరాగాంధీ మాత్రమేననిపిస్తుంది.

ఇతరపార్టీల ప్రాధాన్యం పొత్తు— కనపడంలేదు. చరణ్ మంత్రివర్గంలో చేరడంద్వారా స్వర్ణసింగ్ కాంగ్రెస్ ఆత్మహత్య చేసుకున్నది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు కొన్ని 'పాకెట్'లు తప్ప చెప్పుకోదగిన వ్యాప్తమైన బలంలేదు. అవి ఈసారి ఏ పార్టీతోనూ సర్దుబాటు చేసుకునేట్లులేదు. ఎ.డి.ఎం.కె., డి.ఎం.కె. వంటి ప్రాంతీయ పార్టీలను ప్రజలు ఎంతవరకు ఆదరిస్తారో చెప్పలేము కర్నాటకలో అర్స్ పరిస్థితి అయోమయంగా వుంది. అన్ని పార్టీల నుంచీ నడక ఇందిరా కాంగ్రెస్ వైపే వున్నది కాని, ఇతర పార్టీలలోకి పోయే వాళ్ళు అరుదుగా వున్నారు. ఉత్తరదేశంలో ఇందిరాగాంధీకి అనుకూలంగా ఇదివరకే మార్పువచ్చింది ముక్కోణపు పోటీలు అనివార్యం కాబట్టి, దాని అనుకూలత ఇందిరా కాంగ్రెస్‌కే వనేది స్పష్టం ఈ విధంగా వ్యక్తిగతంగా చూచినా, పార్టీ పరంగా చూచినా గాలి ఇందిరాగాంధీ వైపే వీస్తున్నది. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెలిబుచ్చినట్లు, ఇందిరాగాంధీ ప్రధాని కావడానికే మధ్యంతర ఎన్నికలొచ్చాయేమో అనిపిస్తుంది.

★

---

✶

మీరు మమ్ము వీడి మూడేళ్లు నిండినా,
మీ మంచితనపు సుగంధం ఇంకా మా
మనస్సులను గాఢంగా అలరిస్తూనేవుంది
మీరు వదలిపోయిన వెలుగుదివ్వె
తమస్సులను చీల్చి మాకుదారితీస్తూనేవుంది

✶

తే 9-9-1979 న తృతీయవర్ధంతి సందర్భంలో



# శ్రీ ఆల్తూరు రామరెడ్డిగారి

పవిత్రాత్మకు ఇదే మా కర్పూరనివాళి

—బంధుమిత్రులు.

శోభన్‌బాబు ఉవాచ

# హీరోలకు వయస్సుతో నిమిత్తం లేదట!

హీరోలకు వయో పరిమితిలేదట. శోభన్‌బాబు ఉవాచ ఇది. ఇటీవల గుంటూరులో జరిగిన ఒకానొక అవార్డు సభలో మాట్లాడుతూ ఆయన ఈ అభిప్రాయం వ్యక్తపరిచారు. హీరోలు తమ చిత్రాల విజయాలను ఆధారం చేసుకొని ఎన్నాళ్ళ

సినిమా

యినా హీరోలుగానే చెలామణీ కావచ్చునని; వయస్సు మీరింది గనుక వలానారకం వేషాలకు పనికిరారనికాదీ, ఫలానారకం వేషాలకే పనికివస్తారనికాదీ హీరోల విషయంలో ఆంక్ష విధించడానికిలేదని శోభన్‌బాబు అభిప్రాయం.

ఇదొక విచిత్రమైన వాదన. ఇందులో సత్యం ఎంతేఉందో అసత్యమూ అంతే ఉంది. హీరోలు చేస్తున్నది ప్రభుత్వోద్యోగమైతే వయోపరిమితి, రిటైర్మెంటు వగైరా గొడవలుంటాయి. వారిది వృత్తేకానీ ఉద్యోగం కాదుగనుక రిటైర్మెంట్ అన్న ప్రశ్నలేదు. ఆమాటకొస్తే ఏ వృత్తిలోనూ రిటైర్మెంట్ లేదుకదా? లాయర్ రిటైర్ కాదు; డాక్టర్ రిటైర్ కాడు; వ్యాపారి రిటైర్ కాడు. కాబట్టి సినిమానటుడుకూడా రిటైర్ కావల్సిన అవసరంలేదు; నిబంధనా లేదు. పైగా వాళ్ళ చిత్రాలు జనాన్ని ఆకర్షిస్తూవుంటే ఎందుకు రిటైర్ కావాలి? ఈ భూప్రపంచకంమీద సినిమా అనేవస్తువు

పుట్టిననాటినుంచి ఈరోజుదాకా ఎవరైనా తనకు వయస్సు వచ్చేసిందిగనక రిటైరైపోతున్నానోచ్ అని స్వచ్ఛందంగా ప్రకటించుకొని వైదొలగారా? డాగ్లస్‌ఫెయిర్‌బ్యాంక్స్, గ్రిగరీపెక్ వగైరా పాశ్చాత్యనటులు సైతం వయస్సుకు తగిన వేషాలు వేసినవారే. దిలీప్‌కుమార్, దేవానంద్, రాజ్‌కపూర్, అశోక్‌కుమార్ తదితరులుకూడా వయస్సును కప్పిపెట్టుకొంటే కుర్ర వేషాలు

వేశారు. రాజ్‌కపూర్, షమ్మీకపూర్‌ంటివారి మరీ శరీరం చెప్పినమాట వినకుండాపోతేతప్ప హీరో భూరు పట్టుకొని వేళ్ళాడనివారెవరు? ఎం జి ఆర్. అర వయో పరిమితిపర్వ బాలకుమారుడి వేషాలు వేశారు. పొరపాటున ముఖ్యమంత్రి అయిపోయాడుకానీ, లేకపోతే ఈనాటికీ ఝుమ్మంటూ అమ్మాయిలవెంట గంతులేసే వేషాలతో వెలిగిపోతుండేవాడేకదా!

రామారావు, నాగేశ్వరరావు అరవైకి చేరువ కాబోతున్నా, ఇరవైఏళ్ళలోపున్న 'కాలేజి స్టూడెంటు పిల్లకాయల' మాదిరి ఎగురుతున్నారాలేదా? వాళ్ళు తమ మనవరాళ్ళ వయస్సులోవున్న అమ్మాయిలను ఏడిపిస్తూ, బులిపిస్తూ, మురిపిస్తూ, ముద్దిస్తూ శృంగారాలొలకబోస్తుంటే మనం లొట్టలేసుకొంటూ, ఈలలేసుకొంటూ,

—కొరవ 11 వ పేజీలో



వాసిరాజు ప్రకాశం కొత్తచిత్రం 'బొమ్మలకొలువు'లో జయమాలిని, పల్లవి మధ్య చంద్రమోహన్.

# -తూర్పు వెళ్ళే రైలు-

## సాంకేతికంగా తప్ప చిత్రంలో పసలేదు!

బాపువంటి దర్శకుడు తెలుగుదేశంలో కథకుడు, కథలు గొడ్డుపోయినట్టు, అరవ దేశంలో దేవుళ్ళాడే దౌర్భాగ్యం వస్తుందని నేనెప్పుడూ కలకూడా కనలేదు. అదేమి విచిత్రమో-బాపుమీద నాకు గుడ్డి మోజు? బాపు బొమ్మలన్నా, బొమ్మల కొలువు (సినిమా) లన్నా చచ్చేటంత ఇష్టం. ఆ సినిమాలను కళ్ళుమూసుకొని చూసెయ్యొచ్చని, వేలెత్తి చూపడానికి అవకాశం ఇవ్వడని నాకొక గట్టి నమ్మకం. నాకొక్కడికేకాదు, ఈ అంధవిశ్వాసం నాలాటి వాళ్ళలో చాలమందికి వుందన్న సంగతికూడా నాకు బాగా తెలుసు.

ప్రసాద్

తెలుగుదేశంలో పుట్టి, ఇక్కడే ప్రతిభ బట్టకట్టి, ఈ గడ్డమీదే వస్తున్నా మనం గుర్తించని, గుర్తించినా పట్టించుకోని తెలుగుదనపు తీయదనాలను, తెలుగింటి ఆడపడుచుల మధుర మనోజ్ఞ రూపలావణ్యాలను, తెలుగువారి జీవితాలలోని రసమయతను, తెలుగు పల్లెల సుందర సోయగాలను కళ్ళకు కట్టించి, ఆనంద రసాబ్ధిలో ఓలలాడించడం బాపుకు వెన్నతో పెట్టిన విద్య.

ఇవిమాత్రమేనా? కాదు. ఒక రసానుభూతి, రమణీయభావం, కళామలయానిలాలు బాపు బొమ్మలలో తొణికిసలాడుతుంటాయి. చిత్రాలలో తెప్పలుగా పారుతుంటాయి-అంతేకాదు, వాస్తవికత, శాస్త్రీయ అవగాహనతో సామాజిక సమస్యల విశ్లేషణ, బాపు చిత్రాలకు చుక్కానులు.

అటువంటి బాపు 'బొమ్మ'లు దారిదారిద్ర్యానికి లోనుగావడం, పుక్కిటి పురాణం స్థాయికి దిగజారిపోవడం చూస్తుంటే విరాళ, నిస్పృహ, నీరసం పుట్టుకొస్తు

న్నాయి సమాజానికి, సమాజంలో మార్పుకు కృషిచేయగల, చేస్తున్న వ్యక్తులే ఇట్లా పలాయన మంత్రం పఠించడం, గమనిస్తుంటే సమాజం సంగతి దేముడెరుగు, ఇంక, తెలుగు చిత్ర పరిశ్రమకు కూడా మోక్షం లేదనిపిస్తున్నది

ఇంత ఉపోద్ఘాతానికి ప్రోద్బలమైన చిత్రం, తూర్పువెళ్ళేరైలు- కథ వింటారా టూకీగా చెప్తాను? చెప్పుకోవడానికి దీనిలో ప్రత్యేకత ఏమీ లేదు. అమ్మాయి, అబ్బాయి ప్రేమకథ? అయినా వినండి.

రామకోటి కవి, స్వేచ్ఛాజీవి. తండ్రి ఊరి మంగలి. కులవృత్తి చేపట్టడం రామకోటికి సుతరామూ గిట్టదు. ఊరి పెద్దలమీద కవితల్లి, తండ్రిచేత చెప్పదెబ్బలు తింటూ, జాలాయిగా తిరగడమే ఇష్టం. ఆ ఊరికి పంచదార చిలుకలాంటి అమ్మాయి అలివేలు ఒక రామచిలుకను వెంటబెట్టుకొని మరీవస్తుంది. పట్టి 'తెలంగి' పిల్ల? ఇద్దరిమధ్య లో కుదిరి, ముదురుతుంది. ఒకరినొకరు హత్తుకుంటూ, గంతులేస్తూ, జలకాలాడుతూ యుగళగీతాలు పాడుకొంటుంటారు. ఈ 'ఘోరపాపం' ఊరి పెద్దల కంట బడుతుంది. ఇంకేముంది-రామకోటికి బోడిగుండు, గాడిద ఉత్సవం ఆతరికి తండ్రికి తీరని అవమానం, ఊరిచెరువులో చావు. ఈలోగా రామకోటికి పట్నంపోయి పాటలు రాస్తే. భుక్తి గడుస్తుందన్న జ్ఞానోదయం కలిగి వచ్చేస్తుంది. పట్నంలో ఒక పత్రికాధిపతి ఉద్యోగం కూడా ఇస్తాడు. ఇక్కడ, పల్లెలో వానలు పడవు. పూజారి ఒకవ్రతం చెప్తాడు. దానిప్రకారం కన్నెపిల్ల దిశమొలతో ఊరి చుట్టూ తిరగాలి. అప్పుడు అలివేలు కి వస్తుంది. అట్లా దిగంబరంగా తిరిగేసమయంలో రామకోటి ఊళ్లో అడుగుపెట్టాడు. రాగానే ఈ ఘోరం. వెంటనే (దర్శకుడు అందించిన?) చీరపట్టి అలివేలును తీసు

కొని తూర్పు దండిలో వెళ్ళిపోతాడు

ఇంతే చచ్చుకథతో తీసిన సినిమా, అరవ రాజ్యంలో విజయఢంకా మోగించిందట దాన్ని తెలుగులోకి అప్పటంగా దించేసారు.

—కొరవ 11 వ పేజీలో

## బాపు ప్రతిభకు మరొక నిదర్శనం!

తూర్పున సూర్యుడు ఉదయిస్తాడు. తూర్పు వెలుగుకు కేంద్రం పడమట సూర్యుడు అస్తమిస్తాడు. పడమట చీకటి విస్తరణకు మూలం, తూర్పుకు వెళ్ళడం వెలుగును చేరడం. పడమటకు వెళ్ళడం చీకటిలో దూరడం, ఒకటి పురోగమనం. మరొకటి తిరోగమనం.

గ్రిద్దలూరు గోపాలరావు

ఈనాటి సమాజం ఏకోణంనుంచి చూచినా చీకటి మయం. చుట్టూ అలము

—కొరవ 11 వ పేజీలో



# జిల్లావార్తలు

(5వ పేజీ కొరవ)

సర్వోత్కృష్టత. అయినమాట శాసనమవుతుంది ప్రకృతి ఆయనే అనేకసార్లు చెప్పుకున్నారు. నేను మాటచెప్పానంటే అది ప్రభుత్వ ఉత్తరువేనని చెన్నారెడ్డి గారు ఎంతో ధీమాగా ప్రకటించుకున్నారు. అది అహంకారంలోనో, గర్వంతోనో చెప్పుతున్న మాటకాదు, దర్పంతోనెరిగి తాను చెప్పేమాట తన ప్రభుత్వ విధానం కావాలని, ప్రభుత్వ ఉత్తరువుగా చెలామణి కావాలనేది ఆయన అభిప్రాయం, అభిలాష. ఆయన ఆ విధంగా అభిప్రాయపడటమేకాదు. ప్రకటించడమేకాదు. అనేకసార్లు అమలు జరిపారు. ఆయన ఉపన్యాసాలలో వచ్చే విధానపు ప్రకటనలను ఆయన కార్యదర్శి వ్రాసుకొని, ఆయా శాఖలకు వ్రాసి, ఉత్తరువులుగా అమలు జరిగేట్లు చూసేవారు. అంతటి ధీమా కలిగిన ముఖ్యమంత్రి వుండడం నిజంగా గర్వకారణమనికూడా అనుకునే వాళ్ళం.

అటువంటి ముఖ్యమంత్రి ఈ పొరపాటు పనుల్లో దశలు వుండకూడదని. అన్నీ ఒక దశలో అమలు జరగాలని కోపపడి ధృతంగా ఆదేశిస్తే అది అమలుజరగలేదంటే ఏమనుకోవాలి? ఆ లోపం ఎవరిదనుకోవాలి? ఎక్కడున్నదనుకోవాలి? ముఖ్యమంత్రి మాటను పంచాయతీరాజ్ ఇంజనీరింగుశాఖ లక్ష్యపెట్టలేదనుకోవాలా? లేక నిధులు తగినంతగా మంజూరు కానందువల్ల మూడు దశల ముగ్గురిస్థితి అనుకోవాలా? నెల్లూరులో చూస్తే మూడుదశల పద్ధతిలో మార్పేలేదన్నారు, నిధుల మంజూరునుబట్టి పనులు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాన్ని పూర్తిగా మరచిపోయినట్లున్నారు. ఈ తప్పు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుదికాదు. చిన్నాధికారులు ఎట్లాచేయమంటే అట్లా చేయగలరు కాని. స్వతంత్రించి చేయగలరా? కాని ఆరోజు ముఖ్యమంత్రి ఆదేశించింది నేరుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకి, సరేనని సమాధానమిచ్చింది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. అందువల్ల ప్రజలకు కనపడేది ఆయన, పి. ఇ. టి. ఎస్. ఇ. గారు కాదు. పనుల అమలు జరపడంలో ఇ. ఇ. భాస్కరరావు ప్రదర్శిస్తున్న శ్రద్ధాసక్తులు, చురుకుదనం, వేగం ప్రశంసనీయాలు. అందులో రెండు అభిప్రాయాలకు తావులేదు. కాని ఈ దశలు ఏమిటి?

దశల పద్ధతి, అన్నీ ఒకేదశలో జరగాలనే ముఖ్యమంత్రి ఆదేశం ఉద్దేశ్యం, దశలుగా పనిచేస్తే ఆఖరున కొన్ని నిల్చిపోవచ్చునని, ఆ విధంగా జరగకూడదని ఒకదశగా అన్ని పనులు మంజూరైతే, అన్నీ పూర్తికాగలవని ఆయన ఉద్దేశ్యంగా వుంటుందని మా అభిప్రాయం. అదీకాక అవి కేంద్రం కేటాయించే తుఫాన్ నిధుల నుండి జరిగేవి. దశలవారీగా చూపితే ఆ నిధులు మధ్యలోనే నిల్చిపోవచ్చు. అందువల్లనే ముఖ్యమంత్రి ఆ విధంగా ఆదేశించి వుంటారనిపిస్తుంది. ఇక్కడ జరుగుతున్నది చూస్తుంటే ఆయన ఉద్దేశ్యం సరైనదే ననిపిస్తుంది. పెద్దనిర్మాణాలు, పొడుగు రేవులాగం వాటికి సంబంధించినవి తొలిదశలోచేరి పనులు జరుగుతున్నాయి, జరగలేనివాటిని, నాథుడు లేనివాటిని వెనుకబడిపోయాయి. ఏకారణంచేతనైనా నిధులు నిల్చిపోతే, వెనుకబడినవి శాశ్వతంగా వెనుకబడిపోతాయి. ఇదిఅన్యాయం. ముఖ్యమంత్రిగారు జోక్యం కల్పించుకొని, దశలను రద్దుచేయించి, అన్ని పనులూ పరిష్కరించేట్లు చూడాలి. తన మాటను తాను నిలబెట్టుకునేట్లు చూసుకోవాలి.

పంచాయతీరాజ్ పనుల గ్రామాభివృద్ధి దృష్టితో చేసుకునే ఆయాగ్రామస్థులకు ఇస్తే అవి బాగ జరుగుతాయి, ఆ నిధులు సార్థకత చెందుతాయి. కాని ఆ విధంగా జరగడంలేదు. అభిమానం సంపకంగా, ఆషారభూతి తనంగా వున్నట్లుంది. అందువల్లనే బాగంగా, అలజడిగా, పల్లెల్లో తీవ్రమైన అసంతృప్తికరంగా వున్నటుంది. పాలకులకు అది ఆనందమైతే. అది వారు బలమనుకుంటే, దాన్ని వారు తమ అధికృతకు నిదర్శనమనుకుంటే, ఈ విధంగా వ్యవహరిస్తున్నందుకు వారు కోపపడితే, విచారం వ్యక్తం చేయడంతప్ప, చేయగలిగిందేమీ లేదు.

### గూడూరు పాతవిద్యార్థులు- హైస్కూలు కాంపౌండు గోడ

ఇదొక రావణాసురుడికాష్ఠం గూడూరు జి.వ. హైస్కూలుకు ఎంతెంత ఆటస్థలం ఉంది, కానీ కాంపౌండు గోడలేదు. అందువల్ల అది ఆటస్థలమనిపించుకొనక పోవడమటుంచి, పబ్లిక్ పాయిఖానాగా కూడా సద్వినియోగమవుతూంది. గోడ కట్టించడానికి ఎంతలేదన్నా 75 వేల రూపాయలు కావాలి. గూడూరు ధనాఢ్యులైన పైగా విరుంటు వసిస్తే కాని, హైస్కూలుకు గోడకట్టిస్తే కీర్తి కిరీటమూ! అందువల్ల అది ఏళ్ళపూళ్ళుగా తీరని సమస్యగా మిగిలిపోయింది.

జి.వ. హైస్కూలు పాతవిద్యార్థుల సంఘం ఏర్పడి చాలాకాలమైంది, అది కాంపౌండుగోడ నిర్మాణ బృహత్కార్యక్రమాన్ని చేపట్టింది. ఇతే ఎందువల్లనో ఆ సంఘం అంత ఉత్సాహంగా పనిచెయ్యలేదు. ఇప్పుడు దాన్ని పునరుద్ధరించి, హైస్కూలుకు ఉదారభక్తిగా సేవ చెయ్యదలచి, కాంపౌండుగోడకు విరాళాలు అడుగుతున్నారు. సంఘాధ్యక్షులు శ్రీ పి.వి. కృష్ణయ్య పాతవిద్యార్థులెందరో ఉంటారు తలా ఒక రూపాయి యిచ్చినా చాలు. విరాళాలు పంపదలచేవారు శ్రీ దొర్ల భాస్కర రెడ్డి (వివేకానంద రోడ్డు, గూడూరు)కి పంపవచ్చు. ★

## సింహపురి సమస్యలు

(10 వ పేజీ కొరవ)

అంటే ఈ రిక్షాలవాళ్ళు ఆ రోడ్డును అమాంతం ఆక్రమించేశారన్నమాట.

రమేశరైన ఈగుడిసెలవారితో మబ్బు ప్రక్కన కాపురాలు చేసేవారికున్న తలనొప్పి అటుంచినా; ట్రాఫిక్ కు చాల ఇబ్బందిగా వుంటున్నరి. ముత్తుకూరు రోడ్డు చాల ఎక్కువ ట్రాఫిక్ వున్న రోడ్డు. లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లు, బండ్లు ఎక్కువగా తిరిగేరోడ్డు. అటువంటి ప్రధానమైన ఈరోడ్డులో ఆక్రమణలంటే, అసౌకర్యమేకాకుండా ఎంత ప్రమాదం ఇమిడి వున్నదో ఆలోచించండి, రెండువాహనాలు ఒక్కసారిపోయే అవకాశంలేదు. ఏమాత్రం ఏమరపాటులో బండినడిపినా, ఘోరమైన ప్రమాదానికి అస్కారం వుంటుంది. ఈ ఆక్రమణల విప్పింపడి ఏమిటి? ప్రభుత్వం అనేది లేదా? అడిగేనాధుడేలేడా? అని ప్రతిఒక్కరు అడుగుతున్నారు.

బస్సులు, లారీలు గుడిసెలమీదపడి కుటుంబాలకుటుంబాలు హతంకాకముందే; పిల్లల ప్రాణాలు తీయబడకముందే ఈఆక్రమణలను తొలగించడం అవసరం. వీలుంటే వారికి హరనాథపురం ప్రాంతంలోనే ప్రత్యామ్నాయపు స్థలాలు చూపించడం బాగుంటుంది.

బవ్వూరోని ఆక్రమణల విషయంలో రెవిన్యూ అధికారులు, మునిసిపల్ కమీషనరు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాము. •



దీప — హరిత

ఇటీవలం కోటలో గూడూరు లయన్స్ నిర్వహించిన శిశువులపోటీలో ప్రథమ బహుమతి పొందిన ఎల్. వేణుగోపాల్ కుమార్తె దీప; రెండవ బహుమతిపొందిన కరేటి విజయకుమార్ కుమార్తె హరిత.

PHONE 1843

ఏ విద్యార్హత లేకుండా

**B. A., B. Com.,**

లకు Appear కావచ్చును

Postal Tution కూడా కలదు.

**Junior Inter**

క్లాసులు 10-9-79 నుండి

ప్రారంభించబడును

## రాజు ట్యుటోరియల్స్

H. O. Near V. R. COLLEGE NELLORE.

Branch: Opp; FISH MARKET NELLORE

